ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
బుధవారం,ఫిబ్రవరి,25,2026 | పేజీలు : 8

## కాంగ్రెస్ లో చేరిన బిరోల్ సర్పంచ్ మోముల సుధాకర్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి24(ప్రజాదర్బార్)కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని బిరోల్ సర్పంచ్ మోముల సుధాకర్ అన్నారు.మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కోట్ పల్లి మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో బిరోల్ గ్రామ సర్పంచ్ సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన మోముల సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్

నిర్మల్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్, ప్రతినిధి) ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని



వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్,అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్): జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లకు స్వస్థ పలికి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ (సి-సెక్షన్) ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు, ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు.

ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభ ఉపన్యాసం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా లో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్ ఐ యం ఏ అద్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అద్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించడం లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## ప్రధానమంత్రి క్రీడ మహోత్సవాలను విజయవంతం చేయండి..!

హుస్నాబాద్ ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున ప్రధానమంత్రి క్రీడా మహోత్సవ సన్నహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పీఎం క్రీడా మహోత్సవ కోఆర్డినేటర్ దురిశెట్టి సంపత్, మాచర్ల కుమారస్వామి, బొమ్మగాని సతీష్ గారు హాజరయ్యారుసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వారి తెలిపారు పాల్గొని వారిలో ప్రతిభను మేరుగుపరచుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, మంతుర్తి శ్రీకాంత్ , జాలిగాం రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్, పోలోజు సంతోష్, దంచనల శ్రీనివాస్, భూక్యా సంపత్, బొల్లి శ్రీనివాస్ , సర్పంచ్ మధుసూదన్ రెడ్డి

# సత్తుపల్లి విద్యాలయం విద్యార్థిని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం






సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్ న్యూస్ : సత్తుపల్లి విద్యాలయం, శ్రీ చైతన్య కరికులం కు చెందిన విద్యార్థిని చిన్నారి కె. లివిషా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో (ఇంటర్నేషనల్)లో అరుదైన గుర్తింపు సాధించింది. గుడివాడలో నిర్వహించిన "అష్టోత్తర నృత్య కీర్తనావైభవం" కార్యక్రమంలో భాగంగా 108 మంది విద్యార్థులు 12 గంటల పాటు నిరంతర సాంస్కృతిక ప్రదర్శన అందించారు. ఈ మహత్తర కార్యక్రమంలో కె. లివిషా చురుకుగా పాల్గొని తన ప్రతిభను చాటుకుంది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నుంచి కె. లివిషాకు సర్టిఫికేట్ ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చిన్నారి లివిషాను, ఆమె తల్లిదండ్రులను చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆమె ఇలాంటి మరెన్నో పురస్కారాలను గెలుచుకుని పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన ఈ ఘన విజయంపై ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం:ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ శిరీష, సెక్రటరీ చంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దోమల కోసం పొగబెడితే గుడిసె దగ్ధం ఎద్దు మృతి

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 24 ( ప్రజా దర్బార్) (మద్దూరు): దోమల నివారణకు పశువుల పాకలో పొగ బెడితే గుడిసె దగ్ధమై ఎద్దు మృ తి చెందిన ఘటన మద్దూరు పట్టణ శివారులో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు. మద్దూరు శివారులో రైతు కావలి మల్లప్ప.సోమవారం రాత్రి పశువుల పాకలో రెండు జతల ఎద్దులను కట్టేశాడు. రోజువారీ లాగానే పశువులకు దోమలు కుట్టకుండగా. దోమల కుంపటిని అంటించి రాత్రి 9 గంటలకు ఇంటికి చేరుకు.న్నాడు. ఈ క్రమంలో రాత్రి వీచిన గాలికి కుంపటి నుంచి నిప్పులు ఎగిరి గుడిసె మొత్తం అంటుకుంది. మంట దాటికి తూర్పు జాతికి చెందిన ఎద్దు ఒకటి మృతి చెందగా. మరో మూడు ఎద్దులు తాళ్లు తెంచు కొని స్వల్ప. గాయాలతో బయటపడ్డాయి. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని రైతు మల్లప్ప వాపోయారు. మిగిలిన మూడింటికి కాలిన గాయాలు కావడంతో బాధితకుటుంబ సభ్యుల కన్నీరుమున్నీరయ్యారు. ఘటనా స్థలాన్ని మండల పశు వైద్యాధికారి సబిత పరిశీలించి, గాయపడిన పశువులకు చికిత్స అందించారు. బాధిత రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు. పశువులను నమ్ముకొని జీవనం సాగించే రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## తరాలు మారినా కూడా తీరని కష్టాలు

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 24( ప్రజా దర్బార్)మద్దూరు: మండల పరిధిలోని మేడికుంట తండా లో తాగునీటి సమస్య ఏర్పడింది వారం రోజులుగా మిషన్ భగీరథ పథకం నీటి సరఫరా లేకపోవడంతో తండాలోని 8 వ వార్డు లో తీవ్ర తాగునీటి సమస్య ఉత్పన్నమైంది స్థానికులు సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు తాగునీటి సమస్యను పరిష్కరించాలని తండా వాసులు కోరుతున్నారు.


# అధిక లోడుతో ప్రయాణిస్తే లైసెన్స్ సస్పెన్షన్ తంగళ్లపల్లిలో రవాణా శాఖ దాడులు
## - టిప్పర్ సీజ్ - సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి పృద్విరాజ్ వర్మ




రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల జిల్లాలో రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయి. జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు అధికారులు వాహనాలపై కఠినంగా తనిఖీలు చేపట్టారు.ంగళ్ళపల్లి మండల పరిధిలో జిల్లెల్ల షాంభవి స్టోన్ క్రషర్ నుండి కంకర తరలిస్తున్న ఓ టిప్పర్ వాహనాన్ని మంగళవారం ఉదయం సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి పృద్విరాజ్ వర్మ తనిఖీ చేశారు. తనిఖీల్లో వాహనం అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.దీంతో సంబంధిత టిప్పర్ వాహనాన్ని సిరిసిల్ల ఆర్టీసీ బస్సు డిపోకు తరలించి సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సరుకు రవాణా చేసే వాహనాలు నియమాలను ఉల్లంఘించి అధిక లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తామని వాహనదారులను హెచ్చరించారు.జిల్లాలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## భక్తుల తో కిక్కిరిసిన కొండగట్టు క్షేత్రం

ప్రజా దర్బార్/మల్యాల/చొప్పదండి జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. సాధారణంగా మంగళ, శనివారాల్లో కొండగట్టుజాంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.మంగళవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు.భక్తులు ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామివారికి నిర్వహించే ప్రత్యేక అభిషేకాలు, పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.



# నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, లకు ఘనంగా సన్మానం

నేరేడుచర్ల ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్ ప్రతినిధి :నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఇటీవల కాలంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మణ్ , అబ్దుల్ కలీం లను నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు సుంకరి క్రాంతి కుమా ర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భార్గవ్ సైదులు, మిడిసిన



మెట్ల సతీష్ ,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బుడ్డి సురేష్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాపోలు సైదులు, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్సై




జహీరాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) సైబరాబాద్ లో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలలో హద్నూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ లకవత్ రవి కుమార్ (గ్రజ 3321) రెజ్లింగ్ లో కాంస్య పతకం సాధించారు. కఠిన పోటీలో ప్రతిభ కనబరిచి సంగారెడ్డి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. మంగళవారం హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దోమ సుజిత్ ఆధ్వర్యంలో రవిని ఘనంగా సన్మానించారు. ఎస్ ఐ మాట్లాడుతూ రవికుమార్ ఇంక ఎన్నో పథకాలు సాదించాలన్నారు. అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 31 వ వార్డులో కౌన్సిలర్ పర్యటన



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నేడు 31 వ వార్డు లో కౌన్సిలర్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కుం టు న్నారు. అలాగే వార్డులో బోరు ఫీజులు డ్రైనేజీలు మరియు ఇతరత్రా సమస్యల గురించి వార్డు సభ్యుల ను అడిగి తెలు సుకుంటు న్నారు. ఎన్ని కలలో చెప్పిన టువంటి వాగ్దా నాలు ఎప్పటిక ప్పుడు కచ్చితంగా తె లుసుకొని చేసి చూపి స్తాము అని వార్డు సభ్యులకు తెలియ పరిచారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో తేదీ 24-02 - 2026 మంగళవారం ఉదయం సుమారు 08-00 గంటల సమయంలో వాహనాల తనికిలో భాగంగా పాసిగాం నుండి రెబ్బెన కి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఏపి 01టీబీ 0128 డ్రైవర్/ఓనర్ నీకోడే తిరుపతి తండ్రి పోషం ల పై కేసు నమోదు చేయడం జరిగింది.



## ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

# దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు



మహాదేవపూర్, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24, మహాదేవపూర్ మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుక లను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అత్యంత శ్రద్ధగా, సేవా భావంతో నిర్వహించిన కట్కం అశోక్ అందరి ప్రశంసలు అందుకున్నారు సందర్భంగా శ్రీపాద చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే శ్రీపాద చౌక్ వద్ద అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. వేడుకలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీను బాబు ప్రజల పట్ల అపారమైన సేవా భావంకలిగిననాయకుడని, ప్రజలకుకార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించిన సీనియర్ నాయకుడు కట్కం అశోక్ పాత్ర విశేషమని నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కోట రాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ, మాజీ సహకార బ్యాంకు చైర్మన్లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో నాచారం చెరువు ల పూడిక తీత

# పనులు ప్రారంభం:ఎం ఎం సి కమిషనర్

నాచారం, ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24: ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ని నాచారం 21 డివిజన్, హచ్.ఎం.టి 22 డివిజన్ చెరువు ల పూడికతత పనులు ప్రారంభం చేయాలని మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ ని గద్ద క్రాంతి కిషోర్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు కలసి విన్నవించారు. ఈ విషయం పై కమిషనర్ స్పందిస్తూ దోమల నివారణ,మరియు ఫోగింగ్ ఎఫ్.టి.సి మెషిన్ తో గుర్రెపుడెక్క ఆకు ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్కింగ్ ప్రెసిడెం ట్ రాజు, అశ్వత్థామ రెడ్డి,బండారి రఘు,సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ చిలుక నరేష్, ఎన్.ఎస్.యు.ఐ గౌడెల్లి రాకేష్,యూత్ కాంగ్రెస్ చందన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకూడదు

మునుగోడు ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్ ) మునుగోడు నియోజకవర్గం లో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదన్నదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జాజుల స్వామి గౌడ్ అన్నారు. మంగళవారం మునుగోడు మండలం జమస్తాన్ పల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ పేరుతో ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఉచిత కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాజుల స్వామి గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో వృద్ధులకు అర్హులైన వారికి కండ్ల అద్దాలను అందజేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనస్తాన్ పల్లి సర్పంచ్ అందుగుల నరసమ్మ యాదయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు, ఆశా వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్ధిపేట ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) :సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన పాము సరోజన రాజు కూతురు వివాహానికి రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి అందించారు. మంగళవారం ఇట్టి సహాయాన్ని పడిగే లింగం ముదిరాజు వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ....తమ కూతురు వివాహానికి ఆర్థికంగా తోడ్పాటునిచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న ఆయన సేవాభావాన్ని అభినందించారు.

# రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

జిన్నారం, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్):సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఠాకూర్ పద్మా బాయ్ వైద్య చికిత్స నిమిత్తం గౌరవ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు రూ.2,00,000 విలువైన ఎల్ఓసి ను అందజేశారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పద్మా బాయ్‌కు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ ఎల్ఓసి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పద్మా బాయ్ కుటుంబ సభ్యుడు వికాస్ సింగ్‌కు ఎంపీ తరఫున ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం తమ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బీజేపీ అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఠాకూర్ రమణ సింగ్, నాయకులు నీరుడి బిక్షపతి, వర్ధం సాయి గౌడ్, వరుపుల శివశంకర్ రెడ్డి, గాదె పోగుల సద్గురు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కసిరెడ్డి హామీతో రోడ్డు మరమత్తు పనులకు శ్రీకారం..... అప్పారెడ్డిపల్లిలో లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



మాడ్గుల ఫిబ్రవరి24(ప్రజాదర్బార్) అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 27 నుండి నిర్వహించే లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అప్పారెడ్డిపల్లి గ్రామం నుండి నాగిల్ల రోడ్ వరకు ఇరు వైపులా చెట్లను తొలగించి రోడ్డు పై మట్టి పోయడానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం దేవాలయ ప్రాంగణం వద్ద సర్పంచ్ కాస సత్యనారాయణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి గౌరారం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గుంతల మయమైన రోడ్డుపై మరమ్మతు పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకరించడం పట్ల గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలను రాజకీయాల కతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడుతల రజిత యాదయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు తోట వెంకటయ్య యాదవ్, నాగిళ్ళ మహబూబ్.కాసోజు విష్ణువర్ధనా చారి, పల్లిటి రమేష్, ముక్కరి శివలిల శ్రీశైలం, కురిమిద్య సునిత ముత్యాలు, బద్రీ,సెక్రెటరీ వినోద్, మాజీ సర్పంచ్ పల్లెటి జంగమ్మ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కాస జంగయ్య, గ్రామస్తులు కాసోజు బ్రహ్మచారి, కంకణాల కొండల్ రెడ్డి దేరంగుల కృష్ణయ్య ,కాస శ్రీను, జెసిబి మహేష్,కాస లింగం, నాగిళ్ళ శ్రీరాములు పల్లేటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతిలో సర్పంచుల పాత్ర కీలకం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ -స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతన సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే

రంగారెడ్డి 24 ఫిబ్రవరి (ప్రజాదర్బార్):- ముచ్చింతల్ గ్రామ పరిధిలో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి, సహృద్భావ వాతావరం సాధించడం లో సర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు. ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి,గ్రామస్తులకు సేవ చేస్తే మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,డివిజనల్ పంచాయతీ అధికారి సాధన,మండల పంచాయతీ అధికారులు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మెర ఘటన బాధ్యులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలి:తెలంగాణ అంబెడ్కర్ సంఘం

మంగపేట, పీబ్రవరి 24( ప్రజాదర్బార్):నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో ఆలయానికి వెళ్ళిన చాకలి కులం వారిపై పూల వివక్షత తో రెండు నెలల పసికందును అగ్రకుల పెత్తందారుడు శ్రీనివాస్ రెడ్డి కాలితో తన్ని హత్య చేసిన సంఘటనకు బాధ్యుడైన అతని తో పాటు మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నీరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ ఘటనకు బాధ్యులను వెంటనే అరెస్టు చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, ఎల్ పి రవి, నాని కమలాపురం గ్రామ అధ్యక్షుడు దాసరి బుజ్జి, ఉపాధ్యక్షులు గోలి విజయ్ శేఖర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల మోడల్ స్కూల్‌లో అడ్మిషన్ దరఖాస్తుల స్వీకరణ

చేవెళ్ల, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్): తెలంగాణ మోడల్ స్కూల్స్, జూనియర్ కాలేజీలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేవెళ్ల మోడల్ స్కూల్ ఁ జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఎ× నుండి ఀ తరగతుల ప్రవేశాల షెడ్యూల్‌ను ఆన్లైన్ దరఖాస్తులను జనవరి 28, 2026 నుండి ఫిబ్రవరి 28, 2026 వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్వీకరించనున్నట్లు చేవెళ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నపరెడ్డి తిరుమలరెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19, 2026న నిర్వహించబడుతుందని సూచించారు. ఎ× తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, ఎ×× నుండి ఀ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం సంబంధిత మోడల్ స్కూల్‌లోనే ఉంటుందని ఈ మేరకు వెల్లడించారు. ప్రవేశ రుసుము దీజ, ాజ, ాా, జుఔ విద్యార్థులకు రూ. 125, ాజ విద్యార్థులకు రూ. 200గా నిర్ణయించారన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉన్న ాజ విద్యార్థులు జుఔ కోటా కింద 10 శాతం రిజర్వేషన్‌కు అర్హులని స్పష్టం చేశారు. పాఠశాలలో ఇంగ్లీష్ మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫాంలు అందజేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన అధ్యాపకులు, ఎన్సీసీ, స్కౌట్స్ ఁ గైడ్స్ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు వృత్తిపరమైన కోర్సులు, ఐటి/ఐటిఇఎస్, ఐసిటి, అటల్ టింకరింగ్, గణిత ప్రయోగశాలలు, సైన్స్ ఁ కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో లైబ్రరీ, మినరల్ వాటర్ ప్లాంట్, విశాలమైన భోజనశాల, ఆటలు ఁ క్రీడలకు



విస్తృత వసతులు కల్పించినట్లు తెలిపారు. అలాగే సమీపంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో పేద బాలురకు హాస్టల్ సౌకర్యం ఉన్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# స్వచ్ఛమైన నీరు అందించడమే నా కర్తవ్యం బాసుపల్లి సర్పంచ్ తలారి అనంతయ్య



దోమ, ప్రజా దర్బార్, (ఫిబ్రవరి 24):దోమ మండల పరిధిలోని బాసుపల్లి గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి ప్రధాన పైపు పగిలి నీరు అపరిశుభ్రంగా గ్రామస్తులకు సప్లై అవుతుంది. గ్రామంలో అపరిశుభ్ర నీరు రావడం గమనించిన సర్పంచ్ తలారి అనంతయ్య మంగళవారం జేసిబి సహాయంతో లీకేజిని కనిపెట్టి అందుకు శాశ్వత పరిష్కారం చేపట్టారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దడి ఏకుండా పరిశుభ్రమైన నీటిని అందించడం నా ప్రథమ కర్తవ్యమని, అదేవిదంగా గ్రామంలోని సమస్యలపై అన్ని విధాలుగా పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థుల సహాయ సహకారాలతో సమస్యల పరిష్కారానికి ఎల్ల వేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం, కార్మికులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఎల్ఓసి లు అందించిన.. ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ నియోజకవర్గం, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల పరిధిలోని మేడికొండ గ్రామానికి చెందిన రాఘవేంద్ర గౌడ్ కు ఆపరేషన్ నిమిత్తం 7 లక్షల రూపాయలు ఁ పుష్పవతి గౌడ్ లకు ఆపరేషన్ కొరకు : 5లక్షల రూపాయల ఎల్ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# రఘునందన్ రావుని విమర్శించే స్థాయి మీకు లేదు - రైల్వే బోర్డు మెంబర్ పుట్ట వంశీ ముదిరాజ్

దుబ్బాక ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్): కులం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని రైల్వే బోర్డు మెంబర్ పుట్ట వంశి ముదిరాజ్ అన్నారు. మెదక్ ఎంపీ మాధవనెని రఘునందన్ రావుపై కులం పేరుతో విమర్శిస్తున్నందకు వ్యతిరేకంగా మంగళవారం దుబ్బాక పట్టణంలోని రాష్ట్ర బీసీ నాయకులు ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల జరిగిన మున్సిపల్ పాలకవర్గంలో ఎక్స్ అఫీషియో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని ఎక్స్ అఫీషియో ఓటును బిసి బిడ్డకే వేశారని అన్నారు. ముదిరాజ్ ల సామాజిక వర్గం అడ్డుపెట్టుకొని భూకబ్జా దందాలు,చేస్తూ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై విమర్శించడం సరికాదన్నారు. రఘునందన్ రావు ను విమర్శించిన, దిష్టిబొమ్మలు దహనం చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని మండిపడ్డారు.




నీలం మధు ముదిరాజ్ కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ ల అభ్యున్నతికి ఏం కృషి చేసిందో తెలుపాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రాజకీయంగా, సంక్షేమ పరంగా నిర్లక్ష్యం చేస్తోందనే ఆరోపణలు చేశారు. మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, దేవుని ఉపేంద్ర ముదిరాజ్, అంజి ముదిరాజ్, సుంకోజీ ప్రవీణ్ కుమార్,నిహాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మరవెల్లిలో శ్రీ పోచమ్మ తల్లిదేవి చతుర్థ వార్షికోత్సవం - రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి

వట్పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్)వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లిదేవి చతుర్థ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సోమవారం పందిరి ఏర్పాటు చేసి బోనాలు సమర్పించగా, మంగళవారం వాస్తు పూజ, నవగ్రహ పూజ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కళ్యాణం నిర్వహించి, భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు మరవెల్లి టీఆర్ఎస్ అధ్యక్షుడు మెడికుందే కిరణ్, యువజన అధ్యక్షులు తమ్మలి మధు, శేఖర్, లక్ష్మన్, నాగయ్య, వీరన్న, ఆంజనేయులు, వీరేశం, శ్రీనివాస్, జగదీశ్, మాణిక్యం, మన్నే వారి



కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# జైనూర్‌ను జలమయం చేసిన వరుణుడు

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, ఫిబ్రవరి 24:మూడు రోజులుగా కొనసాగుతున్న వర్షాలకు తోడు మంగళ వారం సాయంత్రం కురిసిన భారీ వాన జైనూర్ మండల కేంద్రాన్ని జలమయంగా మార్చింది. గంటన్నరపాటు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు నీటితో నిండిపోయి చెరువులను తలపించాయి. తక్కువ ప్రాంతాల్లో ఇళ్ల ముందువరకు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై నీరు నిల్వవడంతో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాల్సి వచ్చింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు విమర్శిస్తున్నారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కోట్లు ఖర్చు చేసినా తీరని దాహం

## నిధులు మంజూరు.. పనులు పూర్తి.. కానీ ప్రజలకు చుక్క నీరు అందడం లేదు!-ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే ఉద్యమం తప్పదు: కాంగ్రెస్ నేత మోరే రమేష్ కుమార్ హెచ్చరిక

కొత్తగూడెం, ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్: కొత్తగూడెం కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని రామవరం ప్రాంత ప్రజల మంచినీటి కష్టాలు 'అరణ్య రోదన'గా మారాయి. గత ప్రభుత్వాలు రాష్ట్ర స్థాయి మిషన్ భగీరథ కింద సుమారు 3 కోట్లు, కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కింద 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 8 కోట్లు.. ఇలా వెరసి 11 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించినా, నేటికీ ప్రజల గొంతు ఎండిపోతూనే ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరే రమేష్ కుమార్ నిప్పులు చెరిగారు. పైపులైన్ల పేరుతో కాలయాపన - అధికారుల ఉదాసీనత అసెంబ్లీ ఎన్నికలు ముగిసి 28 నెలలు గడుస్తున్నా, రామవరం లోని సుమారు 6 డివిజన్ల ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో యంత్రాంగం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. "వేసవి కాలం ముంచుకొస్తున్నా, పనులు పూర్తయిన ట్యాంకులను ప్రారంభించకుండా పైపులైన్ల సాకుతో కాలయాపన చేయడం ఏంటని?" ఆయన ప్రశ్నించారు. కోట్ల రూపాయల నిర్మాణాలను కేవలం ప్రదర్శన వస్తువులుగా మార్చేశారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యులు మరియు ఉన్నతాధికారులు తక్షణమే చొరవ చూపాలని రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. "రామవరం ప్రజల మంచినీటి కష్టాలు అధికారులకు కనబడటం లేదా? ప్రజా ప్రతినిధులకు ప్రజల దాహం కన్నా ఇతర పనులే ముఖ్యమా?" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వెంటనే పూర్తయిన వాటర్ ట్యాంకులను ప్రారంభించి నీటి సరఫరాను పునరుద్ధరించాలి. ఎండాకాలం దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పైపులైన్ పనులను పూర్తి చేయాలి. నీటి ఎద్దడి తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. "అధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలి.



లేనిపక్షంలో రామవరం ప్రాంత ప్రజలను ఏకం చేసి, పెద్ద ఎత్తున జన ఉద్యమం చేపడతాం. ప్రజల దాహం తీర్చే వరకు విశ్రమించే ప్రసక్తే లేదు" అని మోరే రమేష్ కుమార్ హెచ్చరించారు.

## చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జిగా చిరాగ్ ప్రజీత్ గౌడ్ నియామకం...



చేవెళ్ల, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్ ): జనసేన పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జిగా చిరాగ్ ప్రజీత్ గౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కీ.శే. చిరాగ్ ప్రతాప లింగం గౌడ్ మనవడు అయిన చిరాగ్ ప్రజీత్ గౌడ్‌కు పార్టీ బాధ్యతలు అప్పగించింది. పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దే విధంగా జనసేన ప్రస్థానం కొనసాగుతుందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనదలచిన వారు 96396 36464 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదించా లని సూచించారు. పార్టీ విస్తరణలో యువత, మహిళలు ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా గర్వకారణం: ఆసియా పారా గేమ్స్ ఎంపిక కమిటీ సభ్యుడిగా 'సింగారపు బాబు' ఎంపిక

రుద్రంగి, ఫిబ్రవరి 24:, ప్రజాదర్బార్ రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి గ్రామానికి చెందిన అంతర్జాతీయ పారా వాలీబాల్ కోచ్ శ్రీ సింగారపు బాబు కు అరుదైన గౌరవం దక్కింది. జపాన్‌లోని ఐచి-నగోయాలో జరగనున్న 2026 ఆసియా పారా గేమ్స్ (ఞాంఖు ్ఖుతీఖు +ఖుఎవం 2026) కోసం భారత జట్టును ఎంపిక చేసే సాంకేతిక పరిశీలకులు మరియు ఎంపిక కమిటీ సభ్యుడిగా పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా (్రజ×) ఆయన్ను నామినేట్ చేసింది. 2026 ఫిబ్రవరి 25 నుండి 28 వరకు జాతీయస్థాయి 1ొష్ట్ర పారా సెట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ పురుషులు మహిళా రాబోయే ఆసియా క్రీడలకు క్రీడాకారులను జాతీయ జట్టుకు ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులను గుర్తించి, భారత జట్టును బలోపేతం చేసే బాధ్యతను పారాలింపిక్ కమిటీ వీరికి అప్పగించింది. శ్రీ సింగారపు బాబు గారితో పాటు మరో ఇద్దరు అంతర్జాతీయ కోచ్‌లు (శ్రీ నాగేశ్వర్ రావు, మిస్టర్ సునీల్) కూడా ఈ ప్రతిష్టాత్మక కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ముఖ్య అంశాలు: గ్రామం: రుద్రంగి, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ. నియామకం: 2026 ఆసియా పారా గేమ్స్ భారత జట్టు ఎంపిక కమిటీ సభ్యులు. ప్రధాన బాధ్యత: ఐచి-నగోయా (జపాన్) గేమ్స్ కోసం ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడం. తెలంగాణ ప్రాంతం నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, భారత జట్టు ఎంపికలో కీలక పాత్ర పోషించనుండటం పట్ల స్థానిక ప్రజలు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనపై




నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియాకు బాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## తొలగించిన ప్రిన్సిపాల్ పునర్నియామకానికి వ్యతిరేకంగా మైనార్టీ నాయకుల వినతి

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్: ఫిబ్రవరి 24:జైనూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో విధుల నుంచి తొలగించిన ప్రిన్సిపాల్ సుఫియా నాజ్‌ను తిరిగి నియమించవద్దని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థిని మృతి ఘటనపై నిర్లక్ష్యం కారణంగా ఆమెను తొలగించినట్లు సమాచారం. అయితే రాజకీయ అండతో పునర్నియామక ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు ఆరోపించారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యార్థిని మృతి చెందడమే కాకుండా గత 5 నెలల్లో సుమారు 70 మంది విద్యార్థులు పాఠశాలను విడిచిపెట్టినట్లు వారు ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పునర్నియామకం జరిగితే విద్యార్థుల భద్రతపై అనుమానాలు తలెత్తుతా యని పేర్కొన్నారు. పాఠశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్‌తో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిం చాలని కోరారు. ఈ సందర్భంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్ ఖాన్,నాయకులు షేక్ హైదర్,అబ్దుల్,తదితరులు ఉన్నారు.



## యూరియా యాప్‌ని రద్దు చేయాలి: శశిధర్ రెడ్డి

వేములపల్లి ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్):-ఆన్లైన్ రద్దుచేసి రైతులకు సరిపడా యూరియా అందివ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొల్క పట్నం గ్రామంలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతి ఏట మాదిరిగానే ప్రస్తుత రబీ సీజన్లో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 5 మండలాలకు కలిపి యూరియా యాప్ పెట్టడం వల్ల ఏ సమయంలో యూరియా నిలువలు ఎక్కడున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి వరి పంటలకు యూరియా అందించకపోవడం వల్ల పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే యూరియా యాప్ ను రద్దుచేసి మండలంలోని అన్ని షాపులకు సరఫరా చేసి యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రెమిడాల బిక్షం , శ్రీనయ్య, ,చిన్న వెంకటయ్య, పరమేష్, ఎల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్, సీ.పీలతో భేటీ అయిన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్



నిజామాబాద్, ఫిబ్రవరి 24 : ప్రజా దర్బార్ ప్రతినిధి: రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మంగళవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్యలతో భేటీ అయ్యారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు పకడ్బందీగా అమలయ్యేలా చొరవ చూపాలని, మైనార్టీల భద్రతకు, బాధితులకు న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని చైర్మన్ ఈ సందర్భంగా సూచించారు. మైనార్టీ విద్యాలయాలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చూడాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. చైర్మన్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి ఉన్నారు.

## ధనోరాలో ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల పరిశీలన

సిర్పూర్ (యు) ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24: మండలంలోని ధనోరా గ్రామంలో కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ(ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పనిస్థలిని సందర్శించి కార్మికుల హాజరు, పనితీరు, సగటు వేతన చెల్లింపులపై సమీక్ష నిర్వహించారు. కార్మికుల సంఖ్య పెంచి, సగటు వేతనం మెరుగుపరచాలని ఎఫ్.ఏ.కు సూచనలు చేశారు. అనంతరం లంబాడీ తండాలో వేతనదారులతో సమావేశం నిర్వహించి వారికి ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు వివరించారు. పనుల్లో చురుకుగా పాల్గొని లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. తదుపరి నర్సరీని సంబంధిత టి.ఏ., ఎఫ్.ఏలతో కలిసి పరిశీలించారు. మొక్కల పెంపకం, సంరక్షణపై అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఏ. రాథోడ్ తిరుపతి, ఎఫ్.ఏ. జాధవ్ విశ్వం రావు పాల్గొన్నారు.



# నేటి నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

### -నేటి నుంచి ప్రారంభం అయ్యే పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు

### --ఫిబ్రవరి25 నుండి మార్చ్ 18 వరకు పరీక్షలు--ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాయండిజగిత్యాల జిల్లా ఇంటర్మీడియేట్ విద్యధికారి నారాయణ







జగిత్యాల, ఫిబ్రవరి 24, (ప్రజాదర్బార్) తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకుజరుగనున్నాయి. జగిత్యాల జిల్లాలో జరిగే ఇంటర్ పరీక్షల కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పటు చేసినట్టుజగిత్యాల జిల్లా ఇంటర్మీడియేట్ విద్యధికారి నారాయణ తెలుపుతూ ఈ పరీక్షల నిమిత్తం 4 సిట్టింగ్ స్క్వాడ్ లని 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు అలాగే దాదాపు420 ఇన్విజిలేటర్స్ డ్యూటీ చేస్తున్నారు అని తెలిపారు 30 మంది సీఎస్ లు, 30 మంది డిఓ లు వుంటారు అని తెలిపారు ప్రైవేట్ కాలేజ్ లకు సంబంధించి 12 ఏసీఎస్ లు వుంటారు అని తెలిపారు. ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యా హ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి విద్యార్థిని విద్యార్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే నిర్ధారించుకుని, నిర్ణీత సమయానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. హాల్ టికెట్ తో పాటు అనుమతించిన స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకురావాలి. ప్రతి పరీక్ష కేంద్రాలలో పోలీస్ ల డ్యూటీ లతో పాటు హెల్త్ డిపార్ట్ మెంట్ వారుకుడా వుంటారు అని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో సి సి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడును అని తెలిపారు. ఈ పబ్లిక్ పరీక్షలలో 15123 విద్యార్థులు రాస్తున్నారు అని తెలిపారు ప్రతి ఒక్కరూ పరీక్ష హాల్ లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు లేదా ఏవైనా వాచీలు అనుమతించబడవు అని తెలిపారు విద్యార్థులు సరైన ప్రణాళికతో చదవడం, పునశ్చరణ చేయడం ఆత్మవిశ్వాసం తో పరీక్షలకు హాజరుకావడం అవసరం. మానసిక ధైర్యం లేదా సహాయం కోసం టెలిమానస్ హెల్ప్ లైన్ నంబర్ 14416 ను సంప్రదించవచ్చు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా ఉన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

## అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 36 మంది కౌన్సిలర్లకు సన్మానం

### పార్టీలకు అతీతంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీల కౌన్సిలర్లకు సన్మానం




ఆర్మూర్ ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్ ) ఆర్మూర్ పట్టణంలో అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అన్ని పార్టీల నుండి గెలిచిన 36 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లను సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లను సన్మానించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరు కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, ఏం ఐ ఎం, కౌన్సిలర్లను ఒక చోటకు చేర్చి సన్మానించడం గొప్ప విషయం అని అన్నారు. 36 మంది కౌన్సిలర్లు ఒక చోటుకు చేరడం గతంలో ఎప్పుడు జరగలేదని అది అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత్రమే జరిగిందని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామని, పాలకవర్గ సభ్యులు కూడా తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్ లు, నాయకులు మెడిసిటీ దాము, ఫౌండేషన్ ప్రెసిడెంట్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య, ముఖ్య సలహాదారులు రిటైర్డ్ ఎంఈవో సాయన్న, మెంబర్లు లింబాద్రి గౌడ్, మల్లేష్ గౌడ్, ఒడ్డేన్న, చిన్నారెడ్డి, నరేష్ ప్రముకులు తమ్మీ శ్రీనివాస్, వెంకట్ రామిరెడ్డి, గిరి, శెట్పల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన సాయి జెన్ శేఖర్



నాచారం, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24: నాచారం డివిజన్ బాబా నగర్, హనుమాన్ నగర్ బార్డర్లలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ లో జరుగుతున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. నూడిల్స్ వీధి మరియు ఐస్ ఫ్యాక్టరీ పక్కన వీధిలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది దయచేసి డ్రైనేజీ పనులు పూర్తి చేసిన తర్వాతే రోడ్లు వేయాలని స్థానికులు కోరడంతో రోడ్డు నిర్మాణ పనులను అప్పటివరకు ఆపాలని కాంట్రాక్టర్కు అధికారులకు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సూచించారు. రెండు వీధుల్లో కూడా డ్రైనేజీ కొరకు నిధులు మంజూరు అయ్యాయని తక్షణమే పనులు ప్రారంభించాలని జలమండలి మేనేజర్ను ఫోన్ ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా నగర్ మరియు హనుమాన్ నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై కళాజాతా అవగాహనా కార్యక్రమం

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్): జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎల్కపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాహనదారు లు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రాణాంతకమని పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ను ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. కళాకారులు పాటల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలను చైతన్యపరిచారు. రోడ్డు దుర్ఘటనలను నివారించేందుకు అందరూ సహకరించాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమము పోలీస్ సిబ్బంది, కళాజాత బృందం సిబ్బంది మరియు వాహన దారులు, యువకులు పాల్గొన్నారు.



# పనితి సైదులు నీ సన్మానించిన ఆలయ కమిటీ

వైరా// ఫిబ్రవరి 24: ప్రజా దర్బార్ వైరా బ్రాహ్మణపల్లి 7వ వార్డ్ లో ఉన్న దాసంజనేయ సమేత భవాని శంకర దేవాలయం లో మన 7 వ వార్డ్ కౌన్సలర్ పణితి సైదులు ఆలయ పూజ కార్యక్రమ లో పాల్గొని అనంతరం పణితి సైదులు సన్మాన సభ లో పాల్గొన్న చెరుకూరి చలపతి రావు,పోటు మధు, పైడిపల్లి నాగేశ్వరావు , చావా నాగేశ్వరావు , ఇక్కడకు వచ్చిన అందరికి అభినందనలు, మనము ఈ రోజు పణితి సైదులు పోయినా టర్మ్లో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో విజయవంతం గా గెలిపించండం జరిగింది పణితి సైదులు సన్మానించుకోవడం అది మన అందరి అదృష్టం గా కుల మతాలకు అతీతంగా సన్మానించుకుంటున్నాము, మన వార్డులో ఏ సమస్య ఉన్న నేనున్నా



అంటూ ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న చెరుకూరి శ్రీనివాసరావు సరిపూడి కోటేశ్వరరావు పైడిపల్లి శ్రీనివాసరావు గన్నమనేని రామారావు. వీరితో పాటు ఇక్కడ గుడికి వచ్చిన..మహిళా భక్తులందరు ఈ సన్మాన సభలో పాల్గొని విజయవంతం చేసారు

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్





**జగిత్యాల, ఫిబ్రవరి 24,(ప్రజాధర్బార్)**జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతుల మొక్క జొన్న పంటను పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలి అని అన్నారు. చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం, ఎరువులు, కరెంటు సకాలంలో అందక రైతులు తీవ్రంగా నష్టపోయారని దానికి తోడు ప్రకృతి కూడా రైతులను పగబట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనందరావు,మాజీ సర్పంచ్ ఎల్ల రాజన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి శ్రీను, వార్డు మెంబర్ బొల్లారం ముత్యం, బాలే చందు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట గంగరాజం, యూత్ అధ్యక్షులు బదుగు గోపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపట్నం శ్రీ సడలమ్మ జాతర వైభవం

గోవిందరావు పేట, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) :మండలంలోని రాఘవపట్నం గ్రామం భక్తి పరవశంతో కళకళలాడుతోంది. ఈ నెల 25,నుండి 27,వరకు కంతెం వంశానికి చెందిన పూజారి కంఠం సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ సడలమ్మ (సమ్మక్క -- సారక్క) జాతరను ఘనంగా నిర్వహించేందుకు సర్వత్రా ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర నేపథ్యంలో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. దేవాలయ ప్రాంగణం రంగురంగుల తోరణాలతో అలంకరించగా, గ్రామ వీధులు భక్తుల రాకపోకలతో సందడిగా మారాయి. కోయ తెగ సంప్రదాయాల ప్రతిబింబంగా ప్రత్యేక పూజా విధానాలు నిర్వహించేందు కు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం గుడి మెలగడం కార్యక్రమం నిర్వహించనున్నారు. గురువారం ఉదయం వనం తేవడం జరగగా, సాయంత్రం 5 గంటలకు సమ్మక్క దేవతను ఆశీర్వదింపజేసే వేడుకలు ఉంటాయి. శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగనుంది. జాతరలో గ్రామ పెద్దలు, కంఠం వంశీయులు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డోలు వాయిద్యాల నడుమ జానపద గీతాలు జాతర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా రాఘవపట్నం సర్పంచ్ కోరం రాం మోహన్ మాట్లాడుతూ జాతరను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కంఠం వంశీయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు దిశా నిర్దేశం





**మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఫిబ్రవరి 24**:రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి లిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయిలి, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్‌సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా మాట్లాడుతూ:ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు.మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు.ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా 5 నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి

## - ఆందోళన వద్దు.... ఒత్తిడి జయిస్తేనే విజయం ఖాయం



**మంథని,24ఫిబ్రవరి, (ప్రజాదర్బార్ )**ప్రశాంతమైన వాతావరణం లో ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ పరీక్షలు రాయాలని పెద్దపెల్లి జిల్లా గురుకులాల సమన్వయ అధికారి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథని ప్రిన్సిపల్ శ్రీనాథ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మంథని పట్టణం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే విజయం ఖాయమని అయనా తెలిపారు. పరీక్ష కేంద్రానికి ముందుగా చేరుకోవాలని అయన సూచించారు. ప్రశ్నలు తెలిసినవే వస్తాయని, కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ముందుగా ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదవాలని ఆయన తెలిపారు. చదివిన తర్వాత వచ్చినటువంటి సమాధానాలను ముందుగా రాసుకోవాలని, తదుపరి మిగతా వాటి గురించి ఆలోచించాలని ఆయన తెలిపారు. సమయాన్ని దృష్టిలో పెట్టుకుని పరీక్షకు సంసిద్ధత కావాలని ఆయన సూచించారు. పరీక్ష రాసే ముందు తగినంత త్రాగునీరు తీసుకోవాలని, ప్రశాంతంగా ఒత్తిడి చేయించుకుంటూ పరీక్షలు రాయాలని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులు విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ నవీన్, సీనియర్ అధ్యాపకులు సరిత, అధ్యాపకులు రమేష్, రాజేష్, రాజమౌళి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

పెంచికల్ పేట్,ఫిబ్రవరి24(ప్రజాదర్బార్): భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ రామకృష్ణ అన్నారు. సోమవారం రోజు ఎల్కపల్లి రైతు వేదికలో ఫార్మా రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటివరకు హార్మ రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం కిసాన్ సహాయం పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను పొందాలన్నా పంటలను కొనుగోలు అమ్మకాలు చేపట్టాలన్న ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ అవసరమని తెలిపారు.వివరాల కోసం రైతు వేదికలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ వంశీ మరియు రైతులు పాల్గొన్నారు.

## వార్డ్ సభ్యుల మొదటి విడత శిక్షణ తరగతులు ప్రారంభం

**మహాదేవపూర్, ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24**,మహాదేవపూర్ మండలంలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి విడత 9 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మహాదేవ పూర్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించబ డినది.ఇట్టి శిక్షణా కార్యక్రమమునకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబుముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారిఅధ్యక్షతనజ్యోతి ప్రజ్వలనతో మొదటి రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమమునకు మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రాణిబాయి. రామారావు,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, మహాదేవపూర్ ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, మహాదేవ పూర్ తాసిల్దార్ రామారావు,టిపోటి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు



# కౌన్సిలర్ల విధులు... బాధ్యతలపై దిశా నిర్దేశం చేసిన

## - ప్లాస్టిక్ ను నిషేధిద్దాం... క్యాన్సర్ ను నివారిద్దాం... - ఎంపీ రఘునందన్ రావు

## - పార్టీలకతీతంగా అభివృద్ధి చేయండి - ప్రజలకు అందుబాటులో ఉండండని కౌన్సిలర్లకు సూచన.... - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 24, (ప్రజాదర్బార్):** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దాం... క్యాన్సర్ మహమ్మారి నుండి ప్రజలను కాపాడుదామని ఎంపీ రఘునందన్ రావు ఇంద్రేశం మున్సిపల్ నూతన కౌన్సిలర్లకు సూచించారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు వారి విధులు బాధ్యతలు గురించి దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీలో కచ్చితంగా కౌన్సిలర్లందరూ అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. సమిష్టి సహకారంతో ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డిగారి అంతిరెడ్డి, శివకుమార్ గౌడ్, రమేష్, రమేష్ నాయక్, మన్నె లక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికి మూగజీవాల ప్రాణాలు

## - చెరుకుపల్లి పశువైద్యాశాలకు తాళం




**దేవరకొండ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్)** గుండ్లపల్లి మండల కేంద్రంలోని పశువైద్యాశాల సిబ్బంది లేక వెలవెలబోతోంది. సరైన పర్యవేక్షణ కరువై, చికిత్స అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి పరిస్థితి 'దీపం ఉన్నా వెలుగు లేని' చందంగా తయారైంది. ఖాళీగా పోస్టులు.. అస్తవ్యస్తంగా సేవలు: ఈ పశువైద్యాశాలలో పనిచేయాల్సిన కీలక సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఇక్కడ విధులు నిర్వహించాల్సిన డాక్టర్ వెంకట్ ఉన్నత చదువుల నిమిత్తం సుదీర్ఘ సెలవులో వెళ్లారు. అసిస్టెంట్ (వి ఎ) ప్రమోషన్ మీద బదిలీ అయ్యారు. ఆఫీస్ సబార్డినేట్ (ఒఎస్) ఇటీవల మరణించారు. దీంతో ఆసుపత్రి నిర్వహణ పూర్తిగా కుంటుపడింది. అత్యవసర కేసులు వస్తే గోపాలమిత్ర సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు. కేవలం డెలివరీలు, ఆపరేషన్లు ఉన్నప్పుడు మాత్రమే ఇంచార్జ్ డాక్టర్ వచ్చి వెళ్తున్న పరిస్థితి నెలకొంది. నా వల్ల కాదు.. నన్ను ఇంచార్జ్ బాధ్యతల నుండి తప్పించండి" అంటున్న ప్రస్తుత ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ నాగయ్య మాటలు వింటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ఆయన తన అసహనాన్ని బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఆందోళన: పశువులే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు ఈ పరిస్థితి శాపంగా మారింది లేకపోవడంతో ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.



# సొంత మరదలు చేతిలో బావ హత్య



హసన్ పర్తి(ప్రజాధర్బార్ ) ఫిబ్రవరి 24:తన భార్య సొంత చెల్లెలు(మరదలు) చేతిలో బాల్నే మొగిలి(75) అనే వ్యక్తి హత్యకు గురైన సంఘటన హసన్ పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో జరిగింది. దీంతో మృతుడు బాల్నే మొగిలి కొడుకు రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు హంతకురాలు వంగ ఇందిరపై హసన్ పర్తి పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్ళినట్లయితే..... బాల్నే మొగిలి తన భార్య సరోజనలు గత 20 సంవత్సరాల నుండి హన్మకొండ అమృత హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా చేసుకుంటూ హనుమకొండలో జీవనం సాగిస్తున్నారు. మృతుని సొంత గ్రామం సిద్దాపూర్ లో తన ఇంట్లో తన భార్య చెల్లెలు వంగ ఇందిర ఉండేది. గత మూడు నెలల క్రితం మృతుని భార్య సరోజన చనిపోగా మొగిలి సొంత గ్రామమైన సిద్ధాపూర్ కు వచ్చి తన సొంతింట్లో ఉంటున్నాడు. అదే క్రమంలో అప్పటికే ఇంట్లో ఉంటున్న వంగ ఇందిర కు, మొగిలి కి తరచూ గొడవలు జరిగేవి. అట్టి విషయం తన కొడుకు అయిన పిర్యాది బాల్నే రాజకుమార్ కు కూడా రెండు, మూడు సార్లు చెప్పుకొని బాధపడినాడని మృతుని కొడుకు రాజ్ కుమార్ తెలిపాడు. సోమవారం రాత్రి సిద్దాపూర్ లో తన సొంత ఇంటి వెనకాల తన తండ్రి అయిన బాల్నే మొగిలి చనిపోయి ఉన్నాడని ఇంటి పక్కన వారు చెప్పగా, తాను వచ్చి చూడగా తన తండ్రి మొహం పైన, నుసలు పైన పదునైన ఆయుధంతో కొట్టి చాతి పైన మెడ చుట్టూ కమిన గాయాలు ఉండి చనిపోయి ఉన్నాడని మృతుని కొడుకు రాజ్ కుమార్ ఫిర్యాదు చేశారు. మొగిలి మృతికి కారణమైన వంగ ఇందిర పై కేసు నమోదు దర్యాప్తు చేసున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి చేరాలు తెలిపారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఫిబ్రవరి: కామారెడ్డి మునిసిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ శెట్కార్ ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు గారు, అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ , కమీషనర్, కౌన్సిలర్లు, నాయకులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**భారీ పోలీసు బందోబస్తు, 144 అమలు**

**ఐదు సిటింగ్ స్క్వాడ్లు, మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్లు**

**పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలుతో పర్యవేక్షణ**

**ప్రజాదర్బార్ తో జిల్లా ఇంటర్ విద్యార్థి విద్యాశాఖ అధికారి**



పాలేరు నియోజకవర్గం ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్ న్యూస్ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 బుధవారం తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో జి ల్లా యంత్రాంగం అత్యంత పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పరీక్షలు రాసేలా సంప్ర దాయ క్రమశిక్షణతో సమగ్ర ప్రణాళిక రూపొందించామని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు ప్రజా దర్బార్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది జిల్లా వ్యా ప్తంగా మొత్తం 35188 మంది విద్యార్థులు ఇంటర్ పబ్లిక్ ప రీక్షలకు హాజరుకానుండగా, అందులో ప్రథమ సంవత్సరం 17,467 మంది, ద్వితీయ సంవత్సరం 17,721 మంది ఉన్నట్లు వివరించారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉం చుకుని జిల్లా వ్యాప్తంగా 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి వేర్వేరుగా బల్లలు, సరిపడా కూర్చునే ఏర్పాట్లు చేసి సౌక ర్య వంతమైన పరీక్షా వాతావరణాన్ని కల్పించినట్లు వెల్లడించారు. పరీక్షల సజావుగా నిర్వహణ కోసం 816 మంది ఇన్విజిలేటర్లను విధుల్లో నియమించగా, వారికి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షల్లో ఎటు వంటి మాల్రాక్టీస్కు తావులేకుండా ఐదు సిట్టింగ్ స్క్వాడ్లు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని, శాంతిభద్రతల దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్షల సమయంలో గుమికూడే పరిస్థితులు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను తాత్కాలికంగా మూసి వేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో తాగు నీటి సౌకర్యం, విద్యుత్, ఫ్యాన్లు, శుభ్రత వంటి కనీస వసతులు కల్పిం చినట్లు తెలి పారు. అత్య వసర పరిస్థి తుల కోసం ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కేంద్రాలను ఏర్పాటు చేసి, అవసరమైతే వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పరీక్షా గదుల్లో సరైన గాలి ప్రసరణ ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు. దూర ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ద్వారా ఉచిత ప్ర యాణ సౌకర్యం కల్పించబడిందని ఆయన తెలిపారు. వి ద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందే కేం ద్రానికి చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవని స్పష్టం చేశారు. నిబం ధనలను అతిక్రమించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి హెచ్చరించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రతా భద్రపరచడం వంటి అంశాలపై ప్రత్యేక భద్రతా వ్యవస్థ అమలు చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు, గ్రౌండ్ ఫ్లోర్ గదులు, అవసరమైన చోట రైటర్లు వంటి సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. తల్లి దండ్రులు విద్యార్థులను ఒత్తిడికి గురి చేయకుండా ప్రోత్సహించాలని, పరీక్షలను భయంతో కాక ఆత్మ వి శ్వాసంతో ఎదుర్కొనాలని సూచించారు. క్రమశిక్షణతో, స మయపాలనతో పరీక్షలకు హాజరవడం ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు గారు ఆకాంక్షించారు. జిల్లాలో సంప్రదాయబద్ధంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన ధృవీకరించారు.

# అడవి పందుల భయంతో

# పంట చుట్టూ అక్రమ విద్యుత్ కంచె... బాలిక మృతి

చేవెళ్ల, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటను రక్షించుకునేందుకు పొలం చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె తగిలి ఏడేళ్ల బాలిక మృతి చెందింది. గ్రామస్తుల వివరాల ప్రకారం, మిర్జాగూడ గ్రామానికి చెందిన ఇబ్రహీంపల్లి యాదయ్య--అనిత దంపతుల కుమార్తె వర్షిణి (7), కుమారుడు రుత్విక్ (5) మంగళవారం పెద్దమ్మ మౌనికతో కలిసి పొలం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా పిల్లలు ముందుగా పరుగెత్తగా, పంట చుట్టూ అడవి పందుల నివారణ కోసం పెదనాన్న మల్లేష్ ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెకు తగిలారు. విద్యుత్ షాక్కు గురైన ఇద్దరు పిల్లలను గమనించిన పెద్దమ్మ మౌనిక, సమీప రైతుల సహాయంతో వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వర్షిణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కాంటినెంట్ ఆస్పత్రిలో రుత్విక్ కు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చట్టపరమైన అంశం ఏమనగా పంటల రక్షణ పేరుతో విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని అధికారులు చెబుతున్నారు. విద్యుత్ చట్టం--2003 ప్రకారం అనధికారికంగా విద్యుత్ లైన్లు ఉపయోగిం చడం, ప్రాణాపాయం కలిగించే విధంగా కంచెలు ఏర్పాటు చేయడం శిక్షార్హం. అలాగే నిర్లక్ష్యంతో మరణానికి కారణమైతే భారతీయ న్యాయసంహిత సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో అడవి జంతువుల భయం ఉన్నప్పటికీ, భద్రతా ప్రమాణాలు పాటించకుండా విద్యుత్ కంచెలు వేయడం ప్రాణాంతకమవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి రండి...

ప్రజాదర్బార్ గుడిహత్నూర్ 24: జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం సందర్భంగా మంగళవారం గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు గ్రామంలో గల "ఎస్ కన్వెన్షన్" హాల్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. డ్రైవర్లకు ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్,

# కన్నం వేసిన 48 గంటలలో కటకటాలోకి నేరస్తులు

## - దొంగలించిన బంగారం, వెండి, నగదు రికవరీ
## - పోలీసులను అభినందించిన ఎస్పీ ఎం రాజేష్ చంద్ర




ఎల్లారెడ్డి. . ప్రజా దర్బార్ కన్నం వేసిన 48 గంటల్లోనే కటకటాల్లోకి ఎల్లారెడ్డి పోలీసుల మెరుపు దర్యాప్తు దొంగిలించిన వెండి, బంగారు ఆభరణాలు, నగదు రికవరీ.కిలాడీ దొంగల జంట అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఎల్లారెడ్డి పోలీసులను జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర అభినందించారు. వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన పిర్యాదుదారు మెరుగు నిర్మల, భర్త సతీష్ కుమార్(35), వృత్తి వ్యవసాయం, కులం మున్నగువారు కాపు తేదీ: 20.02.2026 న తాను కొత్తగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు తన ఇంటిలో ఇనుప పెట్టెలో దాచిన వెండి ఆభరణాలు సుమారు 40 తులాలు, బంగారు ఆభరణాలు సుమారు 6 గ్రాములు రూ. 2,16,000/- నగదు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఇంట్లో ప్రవేశించి, ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, నగదు దాచిన ఇనుప పెట్టెను దొంగలిం చరని, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసు లు జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర ఆదేశాలతో యెల్లారెడ్డి డిఎస్పి పర్యవేక్షణలో ప్రత్యేకంగా రెండు పోలీస్ బృందాలతో దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అందుబాటులో ఉన్న సీసీటీవీ దృశ్యాలను సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి. ఆభరణాలను అమ్మడానికి ఎల్లారెడ్డి పట్టణంలోని ఒక గోల్డ్ షాప్‌కు వచ్చిన వ్యక్తులను అనుమానా స్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిం చగా నేరాన్ని ఒప్పుకున్నారు.

- అరెస్టు చేసిన నిందితుల వివరాలు:

1.పుర్రా మమత (భర్త: సాయిలు, వయస్సు: 35 సం; నివాసం: లింగారెడ్డిపేట్ గ్రామం, ఎల్లారెడ్డి మండలం2.పుర్రా సాయిలు (తండ్రి: పరవయ్య, (50) నివాసం: లింగారెడ్డి పేట్ గ్రామం, ఎల్లారెడ్డి మండలంనిందితులను దొంగతనం జరిగిన 48 గంటలలోపు అరెస్టు చేసి, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించారు. నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వివరాలు:1.కాళ్ల కడియాలు-40 తులాలు 2. కాళ్ల పట్ట గొలుసులు -- 25 తులాలు2.ఒక జత బంగారు కమ్మ బుట్టలు -- సుమారు 6 గ్రాములు 3 బంగారు మాటీలు -- సుమారు 3 గ్రాములు 4.రెండు వెండి ఉంగరాలు -- సుమారు 1 తులం 5. నగదు -- రూ.40,000/-,ఈ కేసును ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి, ఎస్సై బి. మహేష్ సిబ్బంది సమర్థవంతంగా విచారించి, సీసీటీవీ ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా వేగంగా ఛేదించారు. కేసును విజయవంతంగా ఛేదిం చిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందిం చారు.

# ప్రకృతి సాగుతోనే మేలైన దిగుబడి

యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్): మంగళవారం మండల పరిధిలోని దత్తాయిపల్లి రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ పథకం కింద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాగులో మెళకువలు, భూసార పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి జెస్సీ మాట్లాడుతూ.. రసాయన ఎరువులు వాడకుండా దేశీ ఆవు పేడ, మూత్రం ఆధారంగా సాగు చేయాలని పిలుపునిచ్చారు. జీవామృతం, బీజామృతం వాడకం, ఆచ్ఛాదనం (మల్చింగ్), మిశ్రమ పంటలు వేయడం ద్వారా పెట్టుబడి లేని వ్యవసాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా, ప్రజలకు విషరహితమైన ఆహారం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 125 మంది రైతులకు భూసార ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, కృషి సఖిలు పాల్గొన్నారు.

# స్మశాన వాటికపై ఎలైట్ విస్టా వెంచర్ ఆక్రమణ ఆరోపణలు. పరిశీలించిన మండల తహసీల్దార్ అశోక్.

కొండాపూర్, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్): మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో స్మశాన వాటిక భూమిని ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా ఉద్రిక్తతకు దారితీశాయి. గ్రామస్తులు ఈ అంశంపై మండల తహసీల్దార్‌కు, జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తమ కుల సంఘాలకు చెందిన స్మశాన వాటిక కోసం కేటాయించిన సర్వే నంబర్ 101/2లో రెండు ఎకరాల భూమిని ప్రకాష్ గ్రూప్‌కు చెందిన ఎలైట్ విస్టా వెంచర్ నిర్వాహకులు ఆక్రమించారని వారు ఆరోపించారు.ఫిర్యాదుపై స్పందించిన రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి ప్రాథమికంగా పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో రెండు సంఘాలకు చెందిన గ్రామస్తులను అక్కడికి పిలిపించి, వారి సమక్షంలో సర్వే మార్కింగ్ ప్రక్రియను ప్రారంభించారు. భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించేందుకు సాంకేతిక



సిబ్బందితో కొలతలు చేపట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, మరో వారం రోజుల్లో పూర్తి స్థాయి సర్వే పూర్తి చేసి నివేదిక అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సర్వేలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని తేలితే, అక్కడి అక్రమ కట్టడాలను కూల్చివేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే వెంచర్ నిర్వాహకులతో పాటు పరిసర పట్టా భూముల యజమానులకు నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.గ్రామస్తులు స్మశాన వాటిక భూమిని కాపాడాలని అధికారులను కోరగా, అధికారులు న్యాయపరమైన చర్యలు తప్పక ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఈ ఘటనపై చర్చలు కొనసాగుతుండగా, సర్వే నివేదిక అనంతరం పరిస్థితి స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ : సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి లో హెల్మెట్ వినియోగంపై కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.. చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్ర గాయాలు పాలై చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా ఐఎస్ఐ ముద్ర ఉన్న హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వలయాధికారి పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఫిబ్రవరి 24: టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, ఖూ=ూ, జుణూ,ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.



# మండలంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్ ): మండల ఎంపీడీఓ ఆల్బర్ట్ ఎల్కపల్లి, చెడ్వాయి,ఎల్లూర్ గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని ఫీల్డు అసిస్టెంట్లకు సూచించారు. కొలతల ప్రకారం పని చేస్తే ప్రతి రోజు రూ.307 కూలీ వస్తుందని కార్మికులకు తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో సమావేశమై పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## పదవ తరగతి ఇంటర్మీడియట్

# పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు-జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం

(ప్రజాదర్బార్/మహబూబ్ నగర్)పదవ తరగతి,ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.రాష్ట్రంలో ప్రారంభమవుతున్న పదవ తరగతి,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మంగళవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దేశానిర్దేశం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు అలాగే పదవ తరగతి(ఎస్ ఎస్ సి)పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని,మాస్ కాపీయింగ్,చీటింగ్,మాల్ ప్రాక్టీస్,ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితిలోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా





రానా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుల్ లు ఏర్పాటు చేయాలని,గాలి వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు.అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు,తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్క్ లుఏర్పాటు చేయాలని సూచించారు.మాస్ కాపీయింగ్,పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితిలో అనుమతించరాదని స్పష్టం చేశారు.సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్ లు,ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేసి చీటింగ్ జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు.అన్ని కేంద్రాలలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163,సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు.రత్న పత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,వాటిని పోలీస్ పహారాలో పరీక్ష కేంద్రాలకు తరలించి,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూములలో భద్రపరచాలని సూచించారు.ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు.పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా ఐదు నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి,విద్యార్థులు తెచ్చే పుస్తకాలు,బ్యాగులు,ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాల్ టికెట్ అలాగే అవసరమైన స్టేషనరీ తో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు.హాల్ టికెట్లను వెబ్సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ..జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్,పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జెడ్.పి సి.ఈ.ఓ వెంకటరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం

### - ఏ.ఎస్.ఎన్.గార్డెన్ లో జరిగిన జీవ,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు సైన్స్ సెమినార్-హాజరైన జిల్లా సైన్స్ ఫోరం అధ్యక్షులు ఆనంద్

(ప్రజాదర్బార్/మహబూబ్ నగర్)జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా విద్యాశాఖ,పిల్లలమర్రి జిల్లా సైన్స్ పురం జిల్లాలోని అన్ని పాఠశాలల భౌతిక,జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు సైన్స్ సెమినార్ ను ఏ.ఎన్.ఎన్ గార్డెన్ఫంక్షన్ హాల్ మహబూబ్నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా సుబ్బారావు ఎన్.ఐ.ఎన్,మల్లికార్జున్,పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ ఫోరం నుండి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు.ఇందులో మొదటి రెండవ అలాగే మూడవ బహుమతులుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్,ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి,డి.ఎస్.ఓ షంషీర్,కౌకుంట్ల మండల విద్యాధికారులు , పిల్లలమర్రి జిల్లా సైన్స్ పురం అధ్యక్షులు పద్మావతి,ప్రధాన కార్యదర్శి రాములు,ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు ఆనంద్, బయాలజికల్ సైన్స్ పురం అధ్యక్షులు నర్సింలు గౌడ్,శరత్ కృష్ణ,సాయిబాబా,శ్రీహరి రేవతి అరుణమ్మ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ చట్టాలను పరిరక్షించాలి

దుమ్ముగూడెం/ప్రజా దర్బార్/24 ఫిబ్రవరి 2026: ఆదివాసీ ప్రాంతాలలో ఏజెన్సీ చట్టాలను కాపాడాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కు ఏ వి ఎస్ పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సోందే మల్లు దొర వినతి పత్రం అందజేశారు. షెడ్యూల్ ప్రాంతంలో కొందరు గిరిజనేతరులు భూ కబ్జాలకు పాల్పడుతూ ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వీరికి కొందరు అధికారులు కూడా కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో అక్రమ ఇసుక, మట్టి రవాణా జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.



# రసాయన ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

## - యూరియా పంపిణీ పద్ధతులను పరిశీలన



(ప్రజాదర్బార్/మహబూబ్ నగర్)జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంఎస్ రాతి రసాయనిక ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా యూరియా పంపిణీ జరిగే విధానాన్ని పరిశీలించారు.యూరియా పంపిణీ యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు సులువుగా జరగడం పట్ల రైతులు తమ సంతోషాన్ని చేశారు.గతంలో పనులు మానుకొని యూరియా కోసం క్యూ లైన్ లో పడిగాపులు కాల్చి వచ్చేదని,ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని యూరియా యాప్ ద్వారా ఎక్కడైనా బుక్ చేసుకొని తెచ్చుకోవచ్చని తెలిపారు.ఈ యాప్ వచ్చే సీజన్లలో కూడా యూరియా యాప్ ద్వారా తరఫున చేయాలని రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఎంత మాత్రం లేదని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 14,857 బస్తాల యూరియా సరఫరాకు సిద్ధంగా ఉందన్నారు.అదే విధంగా జిల్లాలో ఇంతవరకు హ్యాండ్ 82670 మంది రైతులు 309670 బుక్ చేసుకోగా 307550 యూరియా బస్తాలను సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో కౌలు రైతులు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులు కూడా యాప్ లో యూరియా పొందవచ్చు అని తెలియజేశారు.పారదర్శకంగానే కాకుండా యాప్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులకు యూరియా పంపిణీజరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి శ్రీనివాసులు,ఎం ఎస్ రాటి ఫర్టిలైజర్ డీలర్,రైతులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-26కు ప్రొ.డి.కరుణాసాగర్ ఎంపిక



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్) : గత 35 ఏళ్లుగా భౌతిక శాస్త్రంలో సీనియర్ ప్రొఫెసర్ గా నిరంతరం ఎనలేని సేవలు చేస్తున్న ప్రొఫెసర్ డి.కరుణాసాగర్ ఈ ఏడాది రాష్ట్రం నుండి ఒక్కరికి ఇచ్చే అవార్డు 'సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-2026'కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఈనెల 28న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ లో జరిగే కార్యక్రమంలో ప్రధానం చేస్తామని తెలిపారు. ప్రొ.డి.కరుణాసాగర్ ఓయూ భౌతిక శాస్త్రం హెచ్ఓడి, సిఎఫ్ఆర్డి డైరెక్టర్ గా, ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా, డీన్ ఫ్యాకల్టీగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ గా కొనసాగుతున్నారని తెలిపారు. 35 ఏళ్లుగా భౌతిక శాస్త్రంలో ఓయూలో ఎనలేని కృషి చేస్తూ ఎన్నో సంస్థలచే పురస్కారాలు అందుకున్నట్లు చెప్పరు. కరుణాసాగర్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో 18 మంది విద్యార్థులు పిహెచ్.డి పట్టా పొందారని, 50కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించాని తెలిపారు. పిహెచ్.డి, పరిశోధన విద్యార్థులు భౌతిక శాస్త్రంలో ప్రొ.కరుణ సాగర్ ను ఆదర్శంగా తీసుకొని విదేశాలలో స్థిరపడి భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్ రంగాలలో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని కృషి చేస్తున్నారని తెలిపారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డిసిసిబి) అభివృద్ధి ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి




(ప్రజాదర్బార్/మహబూబ్ నగర్)జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అభివృద్ధి ప్రణాళిక లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్,జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇన్చార్జి విజయేంద్ర బోయి అన్నారు.మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సమావేశ మందిరంలో నిర్వహించిన డి.ఎల్.ఎం.ఆర్.సి సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పర్సన్ ఇన్చార్జి,కమిటీ సభ్యులతో బ్యాంక్ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లోని ముఖ్య ఎజెండా అంశాలను సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ,స్వయం సహాయక (ఎస్.హెచ్.జి)ను అనుసంధానం చేయాలని,బ్యాంక్ డి ఎ పి లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అసమతుల్యతలను తగ్గించేందుకు (పి.ఎ.సి.ఎస్)బ్యాంకులు,పిఎసిఎస్ జిల్లా సహకార అధికారి(డిసి.ఓ)పరస్పరం సమన్వయంతో నెలవారి సమీక్షలు నిర్వహిస్తూ పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ డిఏపి లో సూచించిన లక్ష్యాలను సాధించి,సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశానికి ఇన్చార్జి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె రవి కాంత్ రెడ్డి,జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటాస్ పాల్,జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నోడల్ అధికారి ఎం. నిర్మలాదేవి,డి జి ఎం,టి జి సి.ఏ.బి. డి.బి. ఎం,నా బార్డ్ పి మనోహర్ రెడ్డి బ్యాంక్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# 22వ డివిజన్ లో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ కేటాయింపు.

ప్రజాదర్బార్, కరీంనగర్ :కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్ లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్ కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి:టీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానాని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న టీయూడబ్ల్యూజే ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఏ లతీఫ్, మహమ్మద్ యూనుస్, రాజేష్,ఎర్రవటి పోశిరాం, చంద్రశేఖర్, శ్రీనివాసరావు కులకర్ణి , మోహిన్, సుధీర్ కుమార్, మహేష్ జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి - కలెక్టర్

నల్లగొండ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్)నేటి నుంచి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించ నున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్,ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు గాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం



ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు,సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని,పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# - విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్న ప్రిన్సిపాల్..?

దేవరకొండ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఒక విద్యాసంస్థ అధిపతి, వారి చేత కూలీ పనులు చేయిస్తూ వార్తల్లో నిలిచారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (కొమ్మేపల్లి) లో విద్యార్థులతో వంట సామాన్లు, పప్పు బస్తాలు మోపిస్తున్న ఉదంతం స్థానికంగా కలకలం రేపుతోంది. తమ పిల్లలు చదువు కుని ప్రయోజకులు అవుతారని ఎన్నో ఆశలతో తల్లిదం డ్రులు వారిని గురుకుల పాఠశాలకు పంపిస్తున్నా రు. అయితే, అక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పాఠశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో విద్యార్థులు చదువుకోవాల్సిన సమయంలో బరువులు మోస్తూ కనిపిస్తున్నారు. పాఠశాలకు అవసరమైన భారీ వంట పాత్రలు, సామాన్లను విద్యార్థులే మోయాల్సి వస్తోంది. స్టోర్ రూమ్ నుండి వంట గదికి పప్పు,ఇతర నిత్యావసర సరుకుల బస్తాలను విద్యార్థులతోనే మోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులతో ఎలాంటి శ్రమతో కూడిన పనులు చేయించకూడదు. కానీ ఇక్కడ ప్రిన్సిపాల్ స్వయంగా విద్యార్థులను పనివాళ్లలా వాడుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "మేము పిల్లలను చదువుకోవడానికి పంపిస్తే, ఇలా బరువులు మోయించడం ఏంటి?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో సిబ్బంది కొరత ఉంటే ప్రత్యామ్నాయం చూసుకోవాలి కానీ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారు లు స్పందించి, విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్న ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు మరియు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్లాస్టిక్ వాడడం వల్లన పర్యావరణానికి

# తీవ్రమైన నష్టం :శానిటేషన్ ఇనిస్పెక్టర్ వనిత

తుర్కయంజాల్ ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్ ) ఆధిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ అంబెడ్కర్ చౌరస్తా శ్రీరామ్ నగర్ కాలిని లో జై విష్ణు ట్రేడర్స్ నుండి పనేండు వందల పది కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను శానిటేషన్ ఇనిస్పెక్టర్ వనిత స్వాదినం చేసుకొని షాపును మూసి వేయడం జరిగింది. మంగళవారం వారు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను వినియోగిస్తే జరిమానా విధించి దుకాన్నని సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జ్యుట్ బ్యాగులను, ఉపయోగించుకోవాలని, పేపర్ లేదా గుడ్డ, క్లాత్ బ్యాగులు, ప్యాకింగ్ మాత్రమే ఉపయోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఇళ్ల కూల్చివేత అన్యాయం: సిపిఐ




పాలేరు నియోజకవర్గం ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్ న్యూస్ ఖమ్మం నగర శివారులోని భూధాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చివేయడాన్ని తిరుమలాయపాలెం మండలం సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తీవ్రంగా ఖండించారు. ఇక్కడ నివాసం ఉంటున్న సుమారు 600 పేదల కుటుంబాల పై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారుజామునే నేలమట్టం చేయడాన్ని రమేష్ తీవ్రంగా ఖండించారు పదేపదే ఇందిరమ్మ రాజ్యం అనే ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా.. సమాధానం చెప్పాలని ఆయ న నిలదీశారు. కూల్చివేతపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని రమేష్ డిమాండ్ చేశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ , న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయట పెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, పేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడ అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

# టి ఎస్ యూ టి ఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవిందర్ రాజీనామా

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యూ టి ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా గతంలో సేవలందించిన పర్కాల రవిందర్ తన పదవికి, సంఘ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయ సమాజానికి తెలియజేయాలని కోరుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. పర్కాల రవిందర్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంబేద్కర్ నగర్ జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ)గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ రాజీనామా విషయం జిల్లాలోని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కాచిగూడ రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

## కాచిగూడ-సీతాఫల్ మండి-చర్లపల్లి-యాదాద్రి సెక్షన్ల మధ్య రియర్ విండో తనిఖీ





(ప్రజాదర్బార్/హైదరాబాద్)దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మంగళవారం కాచిగూడ రైల్వే స్టేషన్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కాచిగూడ– సీతాఫల్మండి– చర్లపల్లి– యాదాద్రి సెక్షన్ల మధ్య రియర్ విండో తనిఖీ నిర్వహించారు. మంగళ వారం (ఫిబ్రవరి 24,2026) నాడు ఆయన కాచిగూడ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. అలాగే కాచిగూడ–సీతాఫల్మండి–చర్లపల్లి–యాదాద్రి సెక్షన్ల మధ్య రియర్ విండో తనిఖీ నిర్వహించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ తో దానికి ని ప్రారంభించారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతోపాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు ప్లాట్ ఫామ్ నెంబర్ 1 పై ప్రయాణికుల సౌకర్యాలను, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, యార్డ్, పిట్ లైన్ కార్యకలాపాలను పరిశీలించారు. ఆయన సిబ్బంది, అధికారులతో మాట్లాడుతూ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని ఆదేశించారు. గోల్నాక వైపు ఉన్న అక్కడ స్టేషన్ అభివృద్ధి ప్రణాళికను పరిశీలిం చారు. తర్వాత సీతాఫల్ మండి–లాలాగూడ–యాదాద్రి సెక్షన్ లో రియర్ విండో తనిఖీని సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులతో కలిసి తనిఖీని చేపట్టారు. ఈ సందర్భంగా సీతాఫల్మం డి–లాలాగూడ కార్డ్ లైన్ సెక్షన్ లో పురోగతిలో ఉన్న పనులను పరిశీలించారు. ఈ ముఖ్యమైన సెక్షన్ కాజీపేట నుండి కాచిగూడ/ బెంగళూరు వైపు వెళ్లే రైళ్లు మల్కాజ్గిరి లేదా సికింద్రాబాద్ స్టేషన్ కు వెళ్లకుండా నేరుగా వెళ్ళేందుకు సహాయపడుతుంది. అనంతరం చర్లపల్లి–యాదాద్రి మధ్య నిర్వహించిన రియర్ విండో తనిఖీలు సిగ్నలింగ్ వ్యవస్థ, ట్రాక్, కర్వ్, గ్రేడియన్లు, వంతెనలు మొదలైన వాటిని పరి శీలిస్తూ సెక్షన్ భద్రతను పెంపొందించడానికి చేపట్టిన సమగ్ర చర్యలపై దృష్టి సారించారు. యాదాద్రి రైల్వే స్టేషన్ లో 24.45 కోట్ల రూపాయలతో చేపట్టిన పునరా భివృద్ధి పనులను పరిశీలించారు. రాబోయే స్టేషన్ పునరాభివృద్ధి ప్రణాళిక పై అధికారులతో చర్చించారు. లక్ష్యం ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేయడానికి పనులను వేగవంతం చేయాలని అధికా రులకు సూచించారు.

# మహిళా శక్తికి మౌలిక బలం --

## కొండారులో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

మర్రిగూడ,24 ఫిబ్రవరి ప్రజాదర్బార్ ప్రతినిధి మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో మహిళా సాధికారతకు కీలకమైన అడుగు పడింది. ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంబోతు సీతారాం తో పాటు ఎంపీడీవో మునయ్య ప్రత్యేకంగా పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ భూమి పూజ జరగగా, ఈ సందర్భంగా సర్పంచ్ ఆంబోతు సీతారాం మాట్లాడుతూ,"మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళా సంఘాలకు స్వంత భవనం ఉండటం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయి" అని పేర్కొన్నారు.ఎంపీడీవో మునయ్య మాట్లాడుతూ, మహిళా సమాఖ్య భవనం గ్రామ మహిళలకు ఒక కేంద్రంగా మారుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసుకునేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివకుమార్, ఏపీఎం వెంకట్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహతో పాటు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. భవనం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల కార్యకలాపాలకు కొత్త ఊపునిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన గుస్సాడి బృందం

సిర్పూర్ (యు) ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24కోహినూర్ (బి) గ్రామపంచాయతీ పరిధిలోని సోముగూడ గ్రామంలో గుస్సాడి బృంద సభ్యులు గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలిచే కార్యక్రమాన్ని చేపట్టారు. పద్మశ్రీ కనకరాజు గుస్సాడి బృందానికి చెందిన సభ్యులు సమాజ సేవలో మరో మైలురాయిని సృష్టించారు గుస్సాడి బృందం లీడర్ కనక సుదర్శన్ ఆధ్వర్యంలోయువకులు ఐక్యంగా ముందుకు వచ్చి సుమారు రూ.50,000లు సమకూర్చి గ్రామంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. "ఊరంతా వెలుగు -- మా జీవితానికి వెలుగు" అనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామానికి కొత్త వెలుగులు నింపింది.ఈ కార్యక్రమంలో కనక సుదర్శన్, పటేల్ తొడసం గంగారం, దేవరి కుమ్రం మారు, కారోబారి జూగ్నక గోది రావ్, ఆత్రం దేవ్ రావ్, అంబాజీ రావ్, చందు, నోవా నాథ్, సాయిరాజ్, గోవింద్, సంజీవ్, నాగోరావ్, నరేష్, రవీందర్, రమేష్, జంగు, హన్మంత్, కీర్తన్, షేకు, తులసిరాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు పటేల్ దేవరి గ్రామ ప్రజలు యువకులను అభినందిస్తూ, వారి సేవాభావాన్ని ప్రశంసించారు. యువత ఐక్యతతో గ్రామాభివృద్ధి సాధ్యమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.



# నేడు ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు-- 350 మంది విద్యార్థులు హాజరు

మర్రిగూడ 24 ఫిబ్రవరి ప్రజాదర్బార్ మర్రిగూడ మండల కేంద్రంలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించగా, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుంచి మొత్తం 350 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షా హాళ్లలో సౌకర్యాలు, త్రాగునీరు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు కల్పించినట్లు అధికారులు వివరించారు.పరీక్ష సమయంలో అనవసరమైన గందరగోళం తలెత్తకుండా ఎలక్ట్రానిక్ పరికరాల నిషేధం, ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని, గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మానసికంగా ధైర్యంగా పరీక్షలు రాయాలంటూ అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సహకారంతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మొత్తంగా, మర్రిగూడ మండలంలో జరగనున్న ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

